



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు 8

# ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతాం



- ఏఐ తో మా బిడ్డలు జాతీయ స్థాయిలో రాణించాలి
- పదేళ్ల కాలంలో విద్యను విధ్వంసం చేశారు
- విద్యా వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెం బరు 13): ప్రపంచ స్థాయిలో ప్రతి అంశంలో పోటీపడే విదంగా గిరిజన విద్యార్థులను తీర్చిదిద్దు తామని, ఇందుకు గాను గిరిజన గురుకులాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

మిగతా 2లో



## భగీరథ అందక నీటి కష్టాలు..



ఆటో ద్వారా నీటిని తీసుకు వెళుతున్న తండావాసులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):** కుల్కచర్ల మండల పరిధి లోనీ బండమీది తండా అను బంధ గ్రామం తుపాకుల తండాలో మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారు. తాగటానికి నీరు లేక రెండు కిలోమీటర్ల నుండి ఆటోలో, బైకుపై నీటిని తెచ్చు కుంటు న్నామని తండా వాసులు వాపో యారు. వేసవి ప్రారంభం కాకముందే నీటి సమస్య ఈ విధంగా ఉంటే వేసవిలో మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి కొరతను తీర్చాలని వారు కోరారు.

## రైతు కోసం ఎప్పుడైనా పోరాడతాం : ఎంపీ ఈటల రాజేందర్

### ఘట్‌కేసర్‌లో రైతు రుణమాఫీ దీక్షకు మద్దతు - ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్కేసర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13) :** ఘట్కేసర్‌లో రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని రైతులకు ఐక్యతాభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మా వద్ద జెండాలు, పార్టీలు లేవు. మాదంతా రైతు సంక్షేమ ఎజెండా. సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి శంకరప్ప గారిని అధ్యక్షులుగా పెట్టి మీరు చేస్తున్న ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాను” అని తెలిపారు.రైతుల బాధలు వివరించిన ఈటల, “రైతులకు ధర్నాలు చేయడం అవసరం కాదు. వారు పొలంలో పంటలు పండించుకుంటూ గౌరవంగా జీవించాలనుకుంటారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోతేనే టెంట్లు వేసి మైక్ పట్టుకోవాల్సి వస్తుంది. వాటిని పీకేయడం, ఉద్యమాలను ఆపేయడం వంటి వెర్రి బాగోతాలు మంచివి కావు” అని గట్టిగా హెచ్చరించారు.రుణమాఫీ పెండింగ్‌పై మాట్లాడుతూ, “రాష్ట్రవ్యాప్తంగా 9 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. మేమురాజక్ ఫైనాన్స్ శాఖకు పంపించాం. అక్కడే పెండింగ్‌లో ఉందని అగ్రికల్చర్ సెక్రటరీ చెప్పారు. రైతులకు శాఖల వ్యవహారం తెలియదు. తెలంగాణ వ్యాప్తంగా రుణమాఫీ జరిగితే ఘట్కేసర్, మేడ్చల్ రైతులు ఏమి పాపం చేశారు?” అని ప్రశ్నించారు.అలాగే, “ఎద్దు ఏడ్చినా, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదు. ఎంపీ పదవి మా అలంకారం కోసం రాలేదు. ప్రజల ఓట్లతో వచ్చిన ఈ పదవిలో వారి కోసం ఎక్కడికైనా వెళ్తాం, ఏదికైనా పోరాడతాం. అవసరమైతే ముఖ్యమంత్రిని కలసి, మీ అందరినీ వెంట తీసుకెళ్తాను” అని స్పష్టం చేశారు.ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఈటల మండిపడి, “ఆనాడు ముఖ్యమంత్రులు, మంత్రులు ప్రజల సమస్యలు వినేందుకు రెండు గంటలు సమయం కేటాయించేవారు. ఇప్పుడు గోడల వెనక దాక్కుంటున్నారు. మా పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ ఉంటేనే పనులు చేస్తామంటున్నారు. మీ తాత జాగీరా?” అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,కొమ్మిడి శోభ, శ్రీనివాస్ గౌడ్,మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు పి.విక్రం రెడ్డి, రామిరెడ్డి, మహిపాల్ రెడ్డి, బసవరాజు, రామోజీ, లక్ష్మారెడ్డి తో పాటు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో

## అధిక నిధులు

6 లో

- మున్సిపల్, మండలానికి రూ.9కోట్ల 90లక్షలు
- సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



# ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతాం







**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర ఉన్నత విద్యామండలి, షాద్‌నగర్ గిరిజన గురుకుల డిగ్రీ, పీజి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అంశంపై రెండు రోజులుగా జాతీయ స్థాయి సదస్సును నిర్వహించారు. ఇందులో బాగంగా ముగింపు సమావేశం శనివారం పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అద్యాపకులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఎన్నో కష్టాలు పడి చదువుకున్న విద్యార్థిగా తనకు గిరిజన గురుకులాల్లో చదివే విద్యార్థిని, విద్యార్థుల గురించి తెలుసన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. మారతున్న సాంకేతికకు అనుగుణంగా మన గిరిజన గురుకులాల్లో ఉన్న విద్యార్థులు సహితం సిద్దం అవడం సంతోషంగా ఉందన్నారు. సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకుని గిరిజన గురుకులాల్లో చదువుతున్న మా బిడ్డలాంటి విద్యార్థిని, విద్యార్థులు ఏఐ ద్వారా జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఇంగ్లీషుతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. గిరిజన గురుకులాల్లో విద్యాబోధన చేసే అద్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దడానికి చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. ప్రభుత్వం విద్యాపటిష్టతకు చిత్తశుద్ధితో ఉందన్నారు. ఇందులో బాగంగానే పేద విద్యార్థుల కోసం రూ.200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వసతులు కలిగిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ , కళాశాలలను ప్రభుత్వం నిర్మాణం చేస్తుందన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం స్కిల్‌డెవలప్ మెంట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సాంకేతిక రంగంలో పోటీకి సిద్దం చేస్తుందన్నారు. గిరిజన గురుకులాల అభివృద్దికి పెద్ద ఎత్తున నిధులు తెచ్చే బాధ్యత తనదేనని అన్నారు. విద్యావ్యవస్థను పట్టిష్టం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. ఒక సమయంలో ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రితో కలసి వెలుతున్న సందర్భంగా ఆయన తనకు గిరిజన గురుకులాల విద్యావ్యవస్థకు సంబందించి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పినట్లు గుర్తుచేశారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న 6 వేల కోట్ల రూపాయల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో చెల్లించిందన్నారు. ఈ సందర్భంగా సాంఘీక సంక్షేమ గురుకులాలకు చెందిన వెబ్‌సైట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐతో కూడిన చాట్‌బాక్స్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం కృత్రిమ మేథ అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. అదేవిదంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని జెపి దర్గాలో మౌళిక సదుపాయాల కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరిన విదంగా రూ. 8 కోట్లను కేటాయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , సాంఘీక సంక్షేమ శాఖ గురుకులాల కార్యదర్శి కె. సీతాలక్ష్మి, డిప్యూటి కార్యదర్శులు లింగారెడ్డి, వేణుగోపాల్ రావు, గిరిజన గురుకుల డిగ్రీ, పీజి గురుకులాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె, అధ్యాపకులు రాజేశ్వరి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**"వినాయక హిల్స్ కాలనీకి కాంగ్రెస్ శుభ సందేశం"**



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 13): ఐదో డివిజన్ వినాయక హిల్స్ కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని కాంగ్రెస్ నేతలు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనీలో ఎన్నాళ్లుగానో మిగిలిపోయిన డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దొరికిందన్నారు. ప్రజల సమస్యలే మా ప్రాధాన్యం అంటూ ముందుకు వచ్చిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీ వాసుల బాధలను ప్రత్యక్షంగా విని, వెంటనే స్పందించారు.ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ సరస్వతి దృష్టికి తీసుకెళ్లడంతో, తక్షణమే గల్పర్ బండిని పంపించి పనులు ప్రారంభమయ్యాయి. కాలనీ ప్రజలకు ఇది ఒక గొప్ప ఊరట కలిగించిందన్నారు. ఈ సందర్భంలో సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, కమిషనర్ సరస్వతి, డి.ఈ, ఏ.ఈ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ సమస్యలు పరిష్కారమవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,మా మాట విన్నవెంటనే చర్యలు తీసుకున్న రాఘవేందర్ రెడ్డి గారే నిజమైన ప్రజానాయకుడనీ కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాజా వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, నావరు యాదిరెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ సమస్యలకు పరిష్కారం చూపేకాంక్షతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకత్వానికి ఇది మరో నిదర్శనం అని పేర్కొన్నారు.

# బస్తీవాసులతో శభాష్ అనిపించుకున్న విఘ్నేష్‌గౌడ్

**-ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న దాత**
**-దాతను సన్మానించిన గ్రామస్తులు**
**-ఆలయ నిర్మాణానికి రూ.51వేల విరాళం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13): చేవెళ్ల మండలం రేగడిఘనాపూర్ గ్రామ పరిధిలోని వడ్డెర బస్తీకి వెళ్లేదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి కొట్టుకుపోయి బస్తీవాసుల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమస్యను చేవెళ్ల న్యూస్ వేదికగా వివరించిన వెంటనే బీఆర్ఎస్ నాయకులు విగ్నేష్‌గౌడ్ స్పందించి శనివారం ఉదయం పనులు చేపడుతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పైపులు వేయించి మట్టి పోయించి వడ్డెర బస్తీ ప్రజల ఇబ్బందులను తొలగించి రాకపోకలు సాగింపజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులతో శభాష్ విగ్నేష్‌గౌడ్ అంటూ అందరి సమక్షంలో శాలువతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ యువనాయకులు విగ్నేష్‌గౌడ్ మాట్లాడుతూ.... సమాజ సేవలో తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని, సంపాదించిన దాంట్లో కొంతైనా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో చిన్న చిన్న కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజాసేవలో ఉంటానని, ఘనాపూర్ గ్రామంలోని వడ్డెర బస్తీవాసుల రాకపోకలు నిలిచిపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులను తీర్చడం నాకు ఎంతో



సంతోషంగా ఉందన్నారు. మునుముందు కూడా సేవ కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని తెలిపారు.

ఆలయ నిర్మాణంకు రూ.51వేల విరాళం

చేవెళ్ల మండల పరిధిలోని రేగడిఘనాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనాయకులు విగ్నేష్‌గౌడ్ తనవంతుగా రూ.51వేలు విరాళం అందించారు. గ్రామస్తులు విగ్నేష్‌గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సత్యనారాయణ : బండారు దత్తాత్రేయ

**సీనియర్ నేతను పరామర్శించిన మాజీ గవర్నర్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 13) :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు, సీనియర్ నాయకుడు మందార సత్యనారాయణ (98) ని ఆయన నివాసంలో మాజీ కేంద్ర సహాయ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం మర్యాదపూర్వకంగా పరామర్శించారు.

దేశం ఫస్ట్ – పార్టీ నెక్స్ట్ – కుటుంబం లాస్ట్ అనే సిద్ధాంతాన్ని జీవితాంతం ఆచరించిన సత్యనారాయణ బిజెపి బలపరచడంలో ఎనలేని పాత్ర పోషించారు. రెండు పర్యాయాలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ పట్ల నిస్వార్థ నిబద్ధతతో, వృద్ధాప్యంలో కూడా పార్టీ శ్రేయస్సే ఏకైక ధ్యేయంగా కొనసాగుతున్నారు.ఆయన ఆరోగ్యపరిస్థితిని తెలుసుకోవడానికి దత్తాత్రేయ స్వయంగా నివాసానికి వచ్చి సోదరసహృదయంతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేష్, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్,మోహన్ రెడ్డి,బాల్ రాజు, నాగరాజ్ యాదవ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎలికిచర్లలో దొంగతనం చేసిన 30 మేకలు లభ్యం

**- హైద్రాబాద్‌లోనీ జియాగూడ మార్కెట్లో రైతే పట్టుకున్న వైనం**

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:13): గత బుధవారం నాడు అర్ధ రాత్రి సమయంలో మేకలను దొంగతనం చేసిన జరిగింది. మేకల రైతు వెంకటయ్య కుమారుడు గురువారం నాడు ఉదయంలోగ హైద్రాబాద్ లో నీ జీయగుడ మేకల మార్కెట్కు వెళ్ళి చూడగా ఆ మేకలను రైతు ప్రవీణ్ ను మేకలు చూసి మ్య మయ్యా అని మేకలుఅరుస్తుండం చూసి ఈ మేకలు మావే గట్టిగా అర్వడముతో అక్కడున్న మేకల దొంగల ముఠా ప్రవీణ్ చుట్టుముట్టి దాడికి ప్రయత్నించగా రైతు ప్రవీణ్ పోలీస్ ల కు సమాచారం ఇవ్వడంతో పోలీసు లు వచ్చేసరికి దొంగల ముఠా పరారైనరని ప్రవీణ్ తెలిపారు. అనంతరం ఈ 30. మేకలను డీ సి ఎం లో పంపించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీకి కీలకం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13)**: బీఆర్ఎస్ పార్టీ మైనార్టీలకు అండగా ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీకి మైనార్టీలు కీలకమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.డి గాయాజ్ ఆధ్వర్యంలో మండల మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి మైనార్టీల సత్తా చాటాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మైనార్టీలకు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.డి గాయాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చకుండా కాలాన్ని వెల్లదిస్తుందని చెప్పారు. మైనార్టీలు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేసిన హామీలు ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య వంతులను చేస్తే కాంగ్రెస్ నాయకులను వారే ప్రశ్నిస్తారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలో మంచి రోజులు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ ,అనిల్, శివకుమార్ తదితరులు ఉన్నారు.



మైనార్టీ నాయకుతో సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్, పక్కన నాయకులు గయాజ్

# రావల్ కోల్ శివాలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలి

- గ్రామస్తుల డిమాండ్
- యువత ముందుకు రావాలని పిలుపు

**మేడ్చల్ మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13:** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్ కోల్ గ్రామ శివాలయానికి ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన మామిండ్ల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్ శనివారం మీడియాతో మాట్లాడుతూ, ఆలయానికి సంబంధించి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ గత నెల 18వ తేదీన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించామని తెలిపారు.

అలాగే, నోటీసు అందిన 20 రోజుల్లోగా ఆసక్తి కలిగిన వ్యక్తులు నియమావళి ప్రకారం ట్రస్టీషిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామంలోని యువత అధిక సంఖ్యలో స్పందించి ఈ కార్యక్రమంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




## ఘనంగా ఆర్.కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు

- బీసీ విద్యార్థులతో శాలువా కప్పి సన్మానం

**మేడ్చల్ మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13:** బీసీ బడుగు బలహీన వర్గాల నాయకుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీసీ సేన విద్యార్థి సంఘం అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణం నుండి 200 మంది బీసీ విద్యార్థులు కృష్ణయ్య నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం ఆయనకు శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ విద్యార్థుల సంక్షేమం కోసం ఆర్.కృష్ణయ్య గారు ప్రభుత్వాలతో నిరంతరం పోరాడి, బీసీ హాస్టళ్లు, స్కాలర్‌షిప్పు, విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన మేడ్చల్ నాయకులు

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



మేడ్చల్ మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13:మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్యేను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మల్లారెడ్డి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మండల నాయకుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించామని, ఆయన సహకారంతో పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, చిన్నోళ్ల జీవన్, గుంటి కుమార్, సంజీవయ్య, గుంటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిపల్లిలో ఆత్మహత్య

**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 13):** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీలం కమలమ్మ (50 ) అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడింది.

అంకిరెడ్డిపల్లి గ్రామంలోని తన ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈమేరకు శనివారం ఆమె కుమారుడు నీలం సంపత్ కుమార్ కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని సిఐ అర్కపల్లి ఆంజనేయులు దర్యాప్తు చెస్తున్నారు.



## పేదలకు వరం సీఎం సహాయ నిధి

- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్ కుమార్



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13)**: దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సండి అనితకు 34000/- వేలు, మాణిక్య లక్ష్మి కి 13000/-వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో స తమయ్యే నిరుపేదలకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయనిధి పెద్ద సహాయం అవుతుంది. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ ఎర్ర సారంగి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్, కొత్తపేట రాఘవేందర్, ఎండీ సర్దార్, మొగులయ్య,మడుగు సుధాకర్, సంపెల్లి చెన్నయ్య, కారుకొండ నరేష్, చెన్నయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):** విద్యార్థుల విద్య ఉన్నతికి కృషిచేసి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, సంతోషి లను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ...

మండల స్థాయి నుండి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉత్తమ బహుమతులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పాయిపల్లి గౌడ సంఘ సభ్యులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, యువజన సంఘాల సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం..

**ఎస్ఐ రమేష్ కుమార్**




అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):** మహిళల భద్రత కోసమే షీ టీంలను ఏర్పాటు చేశారని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యా లయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ... అన్ని కళాశాలలు, విద్యా సంస్థల వద్ద, ప్రధానమైన కూడళ్లలలో షీ టీం నిత్యం ఉంటా యన్నారు. విద్యార్థులను ఎవరైన లైంగిక వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. లోన్ యాప్‌లు, మొబైల్ ఫోన్లలో వచ్చే ఫేక్ కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండా లని, ఎవరైనా మోసపోతే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
14 సెప్టెంబర్ 2025

# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మొబైల్ హెల్త్ క్యాంప్

- ఆమనగల్లు, మాడ్గుల,తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన 110మంది జర్నలిస్టులు, వారి కుటుంబీకులకు ఉచితంగా వైద్యపరీక్షలు
- నిపుణులైన వైద్యులచే వైద్య పరీక్షల నివేదిక, ఆరోగ్య పరిరక్షణ పట్ల ముందస్తు జాగ్రత్తలు, ఆర్గానిక్ హెల్త్ కిట్ల పంపిణీ
- జర్నలిస్టుల సంక్షేమానికి భవిష్యత్తులో కూడ ఐక్యతా సేవలు కొనసాగుతాయి : ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి








ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13):ప్రజలు, ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ నిర్విరామ విధుల్లో నిమగ్నమయ్యే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మెడి హబ్ సహకారంతో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపును ఏర్పాటుచేసినట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన 110 మంది జర్నలిస్టులు, వారి కుటుంబీకులకు శనివారం సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు సిబిపి, ఊపిరితిత్తులు, కిడ్నీ తదితర డయాగ్నొస్టిక్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేయడంతో పాటు వైద్య నిపుణులచే ఆరోగ్య పరిరక్షణ పట్ల సలహాలు, సూచనలు జరిగిందని ఆయన వివరించారు. అనంతరం ఆర్గానిక్ హెల్త్ కిట్లను జర్నలిస్టులకు సుంకిరెడ్డి పంపిణీ చేశారు. ఈమేరకు శనివారం ఆమనగల్లు పట్టణ సమీపంలోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయం ఎదుట వన్ మెడి హబ్ సహకారంతో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును సుంకిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలిపే దిశలో ముందువరుసలో నిలుస్తారన్నారు. ప్రజలకు సమాచారం అందిం చడంలో వారు ఎదుర్కొనే కష్టాలు, కృషి వలన తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకదని పేర్కొన్నారు.జర్నలిస్టులు, వారి కుటుం బీకులు ఆరోగ్యవంతంగా ఉండటం తన వంతుగా ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటుచేసినట్లు, ఈనెల 14న కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, కల్వకుర్తి, చారగొండ మండలాలకు చెందిన జర్నలిస్టులు, వారి కుటుంబీకులకు కల్వకుర్తి ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయం ఎదుట ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడ జర్నలిస్టుల సంక్షేమానికి ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సుంకిరెడ్డి వెల్లడించారు. అనంతరం వివిధ మండలాల జర్నలిస్టులు మాట్లాడుతూ వృత్తి పరంగా తీరికలేకుండ ఉండే తామ ఆరోగ్య పరిరక్షణకు ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటుచేసిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన జర్నలిస్టులు , వారి కుటుంబీకులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, శివ, నరేందర్‌గౌడ్, మల్లేష్ నాయక్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు జనహృదయనేత ఆర్ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకొని శనివారం విద్యానగర్ బీసీ భవన్ లో రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య కురుమ శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17న ఘనంగా నరేంద్రమోది పుట్టిన రోజు



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13)ః ఈ నెల 17న భారత ప్రధాని నరేంద్రమోది పుట్టిన రోజు సందర్భంగా బిజెపి పార్టీ పిలుపుమేరకు బిజెపి నాయకులు మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యాక్రమంలో చెవేళ్ల పార్లమెంట్ కన్వినర్ మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సేవాపక్ష ఉత్సవాలు, సేవా పక్వడ్ కార్యక్రమాలను నిర్వహించాలని కొరారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ గాంధీ జయంతి వరకు రక్తదాన శిభిరం, చిత్రలేఖణ పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సెక్రటరి కొప్పు భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్‌కుమార్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, మాజీ కో అప్షన్ సభ్యులు జె. సిద్దప్ప నాయకులు లక్ష్మి, సత్యనారాయణ, జి. వినోద్, సి.బీరప్ప, సిహెచ్. ఇందిరా, సంగీత, స్రవంతి, సరస్వతి, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు డి.శివ, నర్సింగరావు, శివ, కుమార్, డి. రాజేశ్, కె. శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల త్యాగాలను ప్రతిఒక్కరు స్మరించుకోవాలి

సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమంలో బిజెపి నేత, విమోచన కమిటి కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13): హైద్రాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని బిజెపి నేత, విమోచన కమిటి కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి కోరారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించిందని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రంలో శనివారం బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నేత, విమోచన కమిటి కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ స్వాతంత్ర్యం కొరకు ఉధ్యమించి అసువులుబాసిన అమరుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలిసి తీరాలన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ స్వాతంత్ర చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని జన్మదినంను పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు. అదేవిధంగా, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్‌లో జాతీయ పతాకం ఎగురవేసి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా పక్వాడా మండల కన్వీనర్ వి. ప్రభాకరాచారి, కో-కన్వీనర్ విక్రాంత్ గౌడ్, జిల్లా గిరిజన మోర్చా నాయకులు మోహన్ సింగ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి. అశోక్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా సెక్రటరీ అన్నారం రాజు, మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ అప్పా, చెన్నయ్య, మండల ప్రధాన కార్యదర్శి హేమంత్ నాయక్, నర్సింహా గౌడ్, ఉపాధ్యక్షులు జంగయ్య, సెక్రటరీ శ్రీధర్ గౌడ్, కోశాధికారి రాజశేఖర్, ఉమ్మడి మండలాల బిజెవైఎం మాజీ అధ్యక్షులు సి.అశోక్, బిజెవైఎం నాయకులు అగ్గి ప్రవీణ్, భానుప్రసాద్, బూత్ కమిటీ అధ్యక్షులు రమేష్,, ప్రవీణ్ యాదవ్, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

★ పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి

★ ఆలయ పరిసరాలను పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవో, సీఐ



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13) : మండలంలోని ఆరుట్ల గ్రామ సమీపంలో జరిగే బుగ్గ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఆయన తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపీడీవో బాలశంకర్, దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. భక్తులకు ప్రసాదం కౌంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తుల వసతుల పనుల ఏర్పాటు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు. బుగ్గరామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఉమారాణి, సీఐ మధు, ఆలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి, అనంగళ్ల యాదయ్య, దాసరమోని రమేష్, ఎన్నుధుల సురేష్, మానిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ మిలాద్ ఉన్ నబి ర్యాలీ ప్రశాంతంగా జరుపుకోవాలి

ముస్లిం సోదరులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించే ర్యాలీని ప్రశాంతంగా జరుపుకోవాలని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం సోదరులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ముస్లిం సోదరులకు మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించే ర్యాలీని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. శాంతి సామరస్యంతో ఊరేగింపు సమయంలో పోలీసులకు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి బందోబస్తు కల్పిస్తామని ఆయన తెలిపారు. అలాగే ముస్లింలందరూ పండుగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని, ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ ఎస్సైలు, సిబ్బంది, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బీజేపిలో రాజశేఖర్ రెడ్డి
# కొత్త ఊపు తెస్తారా..?

- జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డికి బలమైన క్యాడర్ ఉండా..!
- వర్గ విభేధాల వలయంలో జిల్లా అధ్యక్షులు..?
- జిల్లా అధ్యక్షుడిని నచ్చక, మెచ్చక దూరంగా సీనియర్ నాయకులు
- వికారాబాద్ బీజేపిలో కొన సాగుతున్న అంతర్గత పోరు...!
- వర్గ విభేధాలతో అయో మయంలో పార్టీ కార్యకర్తలు




**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13)ః** మా శారదా ఆసుపత్రి నిర్వాహకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గురించి అందరికి తెలిసిందే. గతంలో అతను వైద్యులు, ప్రస్తుతం బీజేపి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. గత ఆరు నెలల క్రితం జిల్లా నుండి 6 మందికి పైగా బీజేపి సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్ష పదవి కోసం అనేక పైరావీలు చేశారు. రాష్ట్ర ముఖ్య నేతలతో సంప్రదింపులు చేసి జిల్లా పదవి తమకే వరిస్తుందని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాని ఎవ్వరు ఊహించని విధంగా బీజేపి రాష్ట్ర నాయకత్వం వికారాబాద్ జిల్లా పగ్గాలను డాక్టర్ కొప్పుల కొప్పుల రాశేఖర్ రెడ్డికి కట్టబెట్టింది. రాజశేఖర్ రెడ్డి రాజకీయ ప్రయాణం ప్రారంభించిన కొన్ని రోజులకే జిల్లా అధ్యక్ష పదవి దక్కడం విశేషం. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి గెలుపుకు రాశేఖర్ రెడ్డి ప్రచారం కూడా నిర్వహించారు. మొత్తానికి జిల్లా పదవిని దక్కించుకున్న ఆయన పార్టీ ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ కార్యకలాపాలు చురుకుగా కనిపిస్తున్నప్పటికీ, అంతర్గతంగా మాత్రం విభేదాలు తలెత్తుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అతను పార్టీలో ఉన్న వర్గ విభేదాల వలయంలో కొట్టుమిట్టాడుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. వికారాబాద్ బీజేపి

పార్టీలో గ్రూపులు రాజకీయలు ఉండడం సర్వసాధారం. ఈ వ్యవహారం గతంలో ఉన్న మాజీ అధ్యక్షులు ప్రహ్లాద్ రావు, సదానంద్ రెడ్డి, మాధవరెడ్డిలు ఉన్న సమయంలో కూడా పార్టీలో అంతర్గత విబేధాలు ఉన్న విషయం అందరికి తెలిసిందే. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డిని కూడా ఈ వర్గ విబేధాలు పట్టి పీడిస్తున్నాయి. జిల్లాలో కొందరు సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డిని వ్యతిరేకించడంతో గ్రూపులు మరింత బలంగా తయ్యారైనాయి. గతంలో ఈ జిల్లా అధ్యక్షుడు మాకొద్దు అంటూ కొందరు నాయకులు రాష్ట్ర కమిటికి ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే జిల్లా అధ్యక్షునిపై ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుంది. ఈ విబేధాల చిచ్చులో రాజశేఖర్ రెడ్డి ఎలా ముందుకు వెళ్తారు ముున్ముందు అతని కార్యచరణ ఎలా ఉంటుంది పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్తారనే సందేహం పార్టీ నాయకుల్లో వ్యక్తం అవుతుంది.

**రాజశేఖర్ రెడ్డికి క్యాడర్ ఉందా...?**

జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డికి బలమైన క్యాడర్ ఎక్కడ కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్ నాయకులు అతనికి దూరంగా ఉండడంతో పాటు అతనికి జిల్లా వ్యాప్తంగా క్యాడర్ లేకపోవడంతో పార్టీలో అంతర్గత సమస్యలకు ధారి తీసే అవకాశం లేకపోలేదని పలువురు చెబుతున్నారు.

అతను జిల్లా అధ్యక్షులు పగ్గాలు తీసుకొని 6 నెలలు కావస్తున్నా పార్టీలో ఉన్న గ్రూపులలో ఏ మాత్రం మార్పు రాలేదని అంటున్నారు. తాజాగా రాజశేఖర్ రెడ్డి జిల్లా కమిటీని నియమించడంతో సీనియర్ నేతల మధ్య పూర్తిస్థాయిలో విభేదాలు బగ్గుమనడంతో ఈ నియమాకం నియమాన్ని తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇలా అతను చేసిన ప్రతి పనికి అడ్డంకులు ఎదురవ్వడంతో మున్ముందు పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్తారో వేచి చూడాల్సిందే...

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

▸▸ జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులకు ప్రతి శనివారం అన్నదానం...



**యాలాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్13):** మండలం పరిధి. లోని జుంటుపల్లి దగ్గరలో ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన రెండవ భద్రాదిగా పిలువబడే జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రతి శనివారం మాదిరిగానే పగిడిపల్లి చెందిన లొంకాల చిన్న భీములు వెంకటమ్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈకార్యక్రమంలో మాజీ చేర్మెన్ హన్మంత్ రావు, కుమారుడు రవి యాదవ్, తదితర భక్తులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టులో లోక్ ఆదాలత్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13)ః** రాజీ మార్గమే రాజ మార్గము అని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాలోని కోర్డులలో లోక్ ఆదాలత్ నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా లోకాదాలత్‌లో ఎన్నో కేసులు పరిస్కారము అయ్యాయని తెలిపారు. భారతదేశ న్యాయ వ్యవస్థలో చాలా మంచి గోప్ప సుగుణాలు ఉన్నాయని భారత న్యాయ వ్యవస్థపై ప్రపంచ వ్యాప్తంగా గొప్పగా చెప్పుకుంటారని అన్నారు. న్యాయ వ్యవస్థలో కోర్టులపై పని భారం ఎక్కువ అవడమో, లేదా సరైన న్యాయ మూర్తులు లేకపోవడం లేదా మౌలిక సదుపాయాలు లేకపోవడమో ఇవన్నీ కారాణాల వల్ల సత్వర న్యాయం అందించలేక పోతున్నామన్నారు. లోక్ అదాలత్ ద్వార రాజీ పడితే కొన్ని కేసుల్లో అయినా సత్వర న్యాయం అందితే కోర్టుల మీద పని భారం తగ్గుతుందన్నారు. ప్రజల్లో కోర్టలపై నమ్మకము పెరుగుంతుందని తెలిపారు. ఈ లోక్ ఆదాలత్‌లో భార్యభర్తల కేసులు, కుటుంబ తాగదాలు, అన్నదమ్ముల కొట్లాట కేసులు, పొలాల గట్ల పంచాయతి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ఆక్సిడెంట్ కేసులు ఇలాంటివి రాజి పడదగ్గ కేసులు పరిష్కరించబడుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, జిల్లా న్యాయసేవ సెక్రటి సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి వైష్ణవి ఎస్పీ నారాయణరెడ్డి, బార్ ప్రెసిడెంట్ బస్వరాజ్, న్యాయవాదులు మాధవరెడ్డి, నాగరాజు, టి. వెంకటేష్ రాము, శ్రీనివాస్, పిపిలు మేరాజ్ బేగం అన్వేష్ సింగ్,. సమీనా బేగం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణంలో
# ఘనంగా ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు

- రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు స్లేట్స్ పంపిణీ
- వేడుకల్లో పాల్గొన్న రిటైర్డ్ ఎస్సై సాయప్ప మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ బిసి రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకూర్
- బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్...



**తాండూరు, మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 13):** రాజ్యసభ సభ్యులు, జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బిసి పోరాట యోధుడు, ప్రజా ఉద్యమ నాయకులు ఆర్. కృష్ణయ్య జన్మదినం పురస్కరించు కొని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం తాండూర్ పట్టణంలోని 25వ వార్డు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు చిన్నారులకు స్కూల్ బ్యాగులు, స్లేట్లు మరియు బిస్కెట్స్ పంపిణీ చేశారు. అలాగే బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమంలొ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్ మాట్లాడుతూ....

బీసీ జాతి ఆత్మగౌరవం కోసం అభివృద్ధి కోసం 50 ఏళ్లుగా ఆర్నిశలు పోరాడుతూ కోట్లాదిమంది గుండెల్లో నిలిచిన ప్రజా ఉద్యమ నాయకులు ఆర్ కృష్ణయ్య అని అన్నారు. వారి త్యాగాలు ఆత్మవిశ్వాసం ధైర్యం బీసీ వర్గాల ఎదుగుదలకు మార్గదర్శక శక్తిగా నిలుస్తాయని ఆర్ కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో ప్రేరణతో వారి నాయకత్వంలో గత 20 ఏళ్లుగా పనిచేయడం చాలా సంతోషమని రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, రిటైర్డ్ ఎస్సై సాయప్ప బిసి రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్ జిల్లా బిసి నాయకులు గడ్డం వెంకటేష్, బిసి సోషల్ మీడియా ఇంచార్జి బస్వారాజ్, బీసీ మహిళా సంఘం ప్రతినిధులు అనిత, నరసమ్మ, మంజుల, విజయలక్ష్మి, జగదీశ్వరి మండలాల అధ్యక్షులు నరేందర్ బసంత్ కుమార్ బిసి నాయకులు గడ్డం వెంకటేష్, పరమేష్, టైలర్ రమేష్, అశోక్ ప్రజారాజ్యం, బాలాజీ ఠాకూర్, అజిత్ ఠాగూర్, జోసఫ్, గోపాల్, రాజు, బిసి యువ నాయకులు, బిసి మహిళాలు అంగన్వాడి టీచర్లు రత్నమాల, సుజాత పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో అధిక నిధులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13)ః చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో చేవెళ్ల మండలం, మున్సిపల్ అభివృద్ధికి రూ.9కోట్ల 90లక్షలు మంజూరయ్యాయని మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, ముడిమ్యాల సోసైటీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య నియోజకవర్గ అభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తున్న ఫలితానికి సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల మండలానికి రూ.9కోట్ల90లక్షలు హెచ్‌ఎండీఏ ప్రత్యేక నిధులు మంజూరు చేశారని తెలిపారు. మరో రూ.9కోట్ల90లక్షల నిధులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మంజూరైన నిధులతో మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల, మల్కాపూర్, పామెన వార్డుల్లో, సింగప్పగూడ, ఎన్కేపల్లి, ఈర్లపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు, వీధి దీపాల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని తెలిపారు. మిగిత గ్రామాల్లో త్వరలో పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య నియోజకవర్గ అభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తున్నారని, నియోజకవర్గానికి పెద్ద ఎత్తున్న నిధులు మంజూరు చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కలుస్తున్నారని, త్వరలో చేవెళ్ల మండలానికి అధిక నిధులు రానున్నాయని తెలిపారు. మున్సిపల్, మండలంలోని వివిధ గ్రామాలకు సీసీ రోడ్డు, వీధి దీపాలకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుండాల సోసైటి చైర్మెన్ నక్కా బుచ్చిరెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, జూలురి పాండుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు బ్యాగరి విజయ్, రవీందర్, శేఖర్‌రెడ్డి, మాణిక్యం, నరేందర్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి, శశిధర్‌గౌడ్, విష్ణు, వీరేశం, శంకర్ తదితరులు ఉన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి : షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని జల్ పల్లి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు కాలేజీ మేనేజ్మెంట్ లు ఆర్థిక ఇబ్బందులతో సతమవుతమవుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని అన్నారు. తెలంగాణలో సెప్టెంబర్ 15, 2025 నుంచి ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఇతర ప్రొఫెషనల్ కాలేజీలు నిరవధిక బందుకు దిగడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం రూ. 1200 కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడంలో ఆలస్యం, గ్రూప్-1 వివాదాలు, ర్యాంకింగ్ లిస్ట్ రద్దు వంటి సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్ధత ధోరణితో విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించి కాలేజీల బందును నివారించాలని షర్ఫుద్దీన్ హమేద్ డిమాండ్ చేశారు.

# టిడబ్ల్యుజెఎఫ్ మహాసభల కరపత్రాలు ఆవిష్కరించిన సుంకిరెడ్డి



మాడ్గుల/ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13): రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తృతీయ మహాసభలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలను శనివారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభల సమన్వయకమిటి కన్వీనర్ యూనూస్, ఉపాధ్యక్షులు చంద్రకుమార్, టిడబ్లుజెఎఫ్ ఆమనగల్లు బ్లాక్ కమిటి అధ్యక్షులు దర్వుల శంకర్, గౌరవాధ్యక్షులు ఆర్. నర్సింహ్మా, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, కోశాధికారి చాట్ల యాదగిరి, కమిటి నాయకులతో కలిసి ఆయన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యతతో ముందుకు సాగి తమ సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతని స్తున్నట్లు తెలిపారు. ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా వన్ మెడి హబ్ సహకారంతో మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేస్తున్నట్లు, రాబోవు రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్లుజెఎఫ్ నాయకులు తూర్పు శ్రీను, రాచాలపల్లి రాజు, షరీఫ్, గిరి, కరుణాకర్, కట్ట జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివంగత అక్కిర యాదయ్య కుటుంబానికి అండగా బిజెపి

### 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



మహేశ్వరం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13): మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన స్వర్గీయ అక్కిర యాదయ్య కుటుంబానికి బిజెపి నాయకులు అండగా నిలిచారు. భారతీయ జనతా పార్టీకి 30 సంవత్సరాలుగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సేవలందించి కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందిన క్రీ:శే అక్కిర యాదయ్య దశదినకర్మ కార్యక్రమంలో శనివారం మండల పార్టీ తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సాయంగా వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బస్వ పాపయ్య గౌడ్ ,జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు టీ. యధిష్ , జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య ,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ , న్యాయవాది అశోక్ ,తుమ్మలూరు మాజీ ఎంపీటీసీ మద్ది రామ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి , శ్రీ రాములు యాదవ్ , బి. శంకర్, కాసుల సురేష్,, శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు బి. రఘు గౌడ్ ఆకుల ప్రకాష్ ఎం. శివ కుమార్, ఎర్ర పాండు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన గాదె రేణురెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13) : మండల పరిదిలోని గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన వడ్డే చిట్టెమ్మ సుందరయ్య కుమార్తె సౌజన్య నవీన్ సింహ వివాహం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెంకటసాయి కన్వేషన్‌లో శనివారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి గట్టిప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె రేణురెడ్డి హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కృష్ణయ్య, ఏదుల మచ్చేందర్, మొకురాల నరేందర్ గౌడ్, ఇంద్రకంటి శివకుమార్‌గౌడ్, దుబ్బ చెన్నయ్య, దైవానందం, రత్నయ్య, శ్యామలరాహుల్, మొకురాల నవీన్‌గౌడ్, వంగూరి శివ సాయి, గోపి తదితరులు పాల్గోన్నారు.

## కడ్తాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**– బిజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13): పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేసేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ దళితమోర్చా రంగారెడ్డి జిల్లా ఉపా ధ్యక్షులు నింగ్యారి యాద గిరి కోరారు. స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో ప్రైవేటు, కార్పొరేట్ కళా శాలల్లో లక్షల రూపాయల ఆర్థిక భారంతో తమ పిల్లలను చదివిం చుకోలేక సామాన్యవర్గాల ప్రజలు ఆవేదనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ మేరకు శనివారం నింగ్యారి యాదగిరి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రానికి పరిసర ప్రాంతాల్లో తాండాలు, గ్రామాలలో నివసించే పేద ప్రజలు, వ్యవసాయకూలీలు, రైతులు ,ఆటో డ్రైవర్లు, తాపీ మేస్త్రీర్లు తమ పిల్లలను పదవ తరగతి వరకు చదివిపించిన అనంతరం పై చదువులకొరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టి చదివించలేక విద్యకు దూరమవుతున్నారన్నారు. కడ్తాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేసేలా చూడాలని పలుమార్లు ఉన్నత అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని, ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి కడ్తాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చొరవచూపాలని నింగ్యారి యాదగిరి కోరారు.

# మతం పేరుతో దాడి చేయడం దుర్మార్గం

★ సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య
★ బీఆర్ఎస్వీ మండల కార్యదర్శి ఆవుల ప్రశాంత్



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13) : క్రైస్తవులపై ఆర్ఎస్ఎస్ మూకలు వ్యూహాత్మకంగా మతం పేరుతో దాడి చేయడం దుర్మార్గమని సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, బీఆర్ఎస్వీ మండల కార్యదర్శి ఆవుల ప్రశాంత్ ఆరోపించారు. శనివారం మండలంలోని తిప్పాయిగూడ గ్రామంలో క్రైస్తవులపై ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న కొందరు వ్యక్తులు దాడి చేయడాన్ని వారు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అన్ని మతాలను గౌరవించాలని సూచించారు. కులమతాలకు అతీతంగా కలిమెలిసి ఉండే గ్రామంలో మత కల్లోలం సృష్టించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, డివైఎఫ్ఐ మండల నాయకులు ఒగ్గు ప్రభాకర్, నాయకులు ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు చెక్క యాదగిరి, ఆవుల మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# లోక్ అదాలత్ లో 22 కేసులు పరిష్కారం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నాంపల్లి కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో సుల్తాన్ బజార్ పోలీసు స్టేషన్ నుండి 22 కేసులు పరిష్కరించబడ్డాయని ఇన్స్పెక్టర్ కె నరసింహ పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేసుల నుంచి బయటపడడం సంతోషకరమన్నారు. కేసుల విషయాల్లో రాజీలే రాజమార్గమని మరోసారి ఇన్స్పెక్టర్ గుర్తు చేశారు.

# విద్యాశాఖను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



- వెంటనే విద్యార్థుల పిజురియంబర్స్ మెంట్ విడుదల చేయండి!
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్..

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:13): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యావ్యవస్థను పటిష్టంగా చేస్తానని హామీ ఇచ్చారు అని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు రుణ భారం మోయలేక పోతున్నారని, వారు అర్ధంతరంగా చదువులు మానేయలిసిన పరిస్థితి ఉందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ తమ భవిషత్తును కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖామాత్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరువ తీసుకొని పాత పెండింగ్ బిల్లులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్ ను కాపాడవలసిన బాధ్యత సి ఎం రేవంత్ రెడ్డి పైననే ఉందని ఆకాష్ నాయక్ తెలిపారు.

# చౌదరి గూడెం గ్రామానికి కొత్తగా అంగన్వాడీ భవనం మంజూరు

**- చౌదరి గూడెంకు అంగన్వాడీ భవనం మంజూరు చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న ప్రత్యేక ధన్యవాదాలు.- గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గరాజు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(. సెప్టెంబరు13): మా చౌదరి గూడెం గ్రామానికి కొత్తగా అంగన్వాడీ భవ నం మంజూరీ చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు గ్రామ కంగ్రేస్ పార్టీ నాయకులు బగ్గరాజుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గాలిగుడా గ్రామానికి కొత్తగా అంగన్వాడీ భవ నం మంజూరీ చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల బి సి సెల్ అధ్యక్షుడు వడ్ వెంకట రాములు ఓ ప్రకటనలో ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎలక్షన్లకు రెడీ అవ్వాలా, వద్దా అన్న సందిగ్ధంలో ఆశావహులు

**ముఖ్యంగా బీసీ ఆశావహుల నాయకులు ప్రభుత్వ ప్రకటనకు ఎదురుచూపు**

యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13 ): మండల కేంద్రంలోని అన్ని పార్టీల నాయకులు, ఆశవాహులు స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం వేచి చూస్తున్నారు. ఆగస్టు నెలలో కేబినెట్ మీటింగ్ ప్రకటనతో సన్నద్ధమైన ఆశావాహులు, ఈ నెలలో కచ్చితంగా ఎన్నికలు జరుగుతాయని మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఆశాభావం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ గవర్నర్ ఆమోద వార్త రావడంతో ఎన్నికలు జరుగుతాయని ఆశావాహులు ఆసక్తితో ఎదురుచూసినా, ప్రభుత్వ ఆమోద ప్రకటన రాకపోవడంతో నిరాశ చెందుతున్నామని తెలిపారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని బీసీ వర్గానికి చెందిన యువత స్థానిక ఎలక్షన్ల కోసం ఎదురు చూస్తుందని, ఈసారైనా బీసీ నాయకులను ఎన్నుకోవడంలో తాము ముందుంటామని, పరిపాలన బహుజనులు చేయాలన్న సంకల్పంతో తాము ఉన్నట్లు యాచారం మండల యువత పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన ఆశావాహులను ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు. యాచారం మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో స్థానిక నాయకులు అందరూ బహుజనులే ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం దీనికి అనుకూలంగా నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. స్థానికంగా వెనుకబడిన కులాల్లో రిజర్వేషన్ కల్పించి నాయకత్వ విలువలను ప్రోత్సహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# కాషాయ జెండాలపై ఎందుకంత కడుపుమంట

**▶▶ అక్రమ మదర్సాపై కన్నెత్తి కూడా చూడని అధికారులు ▶▶ దేవి నవరాత్రులు సమీపిస్తున్న వేళ కాషాయ జెండాలను తొలగిస్తున్న పోలీస్ అధికారులపై అందెల శ్రీరాములు ఆగ్రహం**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):కాషాయ జెండాలపై పోలీస్ అధికారులకు ఎందుకంత కడుపు మంట అని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి కాషాయ జెండాలను శుక్రవారం శానిటేషన్ సిబ్బందితో పోలీస్ అధికారులు దగ్గరుండి తీయించడంపై అందేలా శ్రీరాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ. అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలపై అధికారులు చర్యలు తీసుకోమంటే నెల రోజులు గడువు అడిగారని, కానీ అదే మెజారిటీ హిందువులు ఉన్న గ్రామంలో కాషాయ జెండాలను పోలీస్ అధికారులు ఎవరి మెప్పుకోసం తొలగిస్తున్నారని ప్రశ్నించారు. దేవి నవరాత్రులు సమీపిస్తున్న వేళ అధికారులు హడావిడిగా కాషాయ జెండాలు ఎందుకు తొలగిస్తున్నారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 19వ తారీఖున అధికారులు అడిగిన గడువు ముగిస్తుందని, అక్రమంగా నిర్వహిస్తున్న మదర్స పై చర్యలు తీసుకొని ఎడల తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అధికారులను శ్రీరాములు హెచ్చరించారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భానుకు స్వాగతం పలికిన

**కల్వకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్**



తలకొండపల్లి, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 13) : గాంధీ భవన్లో శనివారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూట్ సమావేశానికి డిల్లి నుండి శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యాక్షులు ఉదయ్ భానును కల్వకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యాక్షులు షాబుద్దీన్, తలకొండపల్లి యూత్ కాగ్రెస్ ఉపాధ్యాక్షులు రమేష్నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీను, విజయ్ తదితరులు పాల్గోన్నారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల వెంకటేష్ చేయూత



తలకొండపల్లి, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 13) : మండల పరిదిలోని చంద్రధన గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య గత 3రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. మల్లయ్య మృతి విషయం స్థానిక మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ ద్వార తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, తాజా మాజీ జడ్పిటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు వారికి మనోధైర్యాన్ని అందిస్తు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా ప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో 3వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యాక్షులు మొక్కాల జంగయ్యగౌడ్, యాదవ సంఘం అధ్యాక్షులు నిదరం చెన్నయ్య, మాజీ అధ్యాక్షులు నిదరం యాదయ్య, కటికల శేఖర్యాదవ్, మల్లేష్యాదవ్, నర్సింహ్మ, యాదయ్య, అజయ్, బాలకిష్ట్య, నరేందర్, తిరుపతయ్య, తదితరులు పాల్గోన్నారు.

**జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలో**

# 4 కొత్తగా అంగన్వాడీ భవనాల మంజూరు

**- మండలాద్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ధన్యవాదాలు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు: 13):. చౌదరి గూడెం మండలానికి 4. నూతన అంగన్వాడీ భవ నాల మంజూరీ చేసిన మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలం లో నీ చౌదరి గూడెం 1., రావిర్యాలా, గాలిగుడ 2, లచ్చంపేట తదితర గ్రామాలకు కొత్త అంగన్వాడీ భవ నాల మంజూరు చేశారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. అంగన్వాడీ భవ నాల ప్రొసీడింగ్ నెంబర్ బి/ ఈ/ ఈ జి ఎస్/ 242/24/25. ప్రకారం మంజూరైంది అని ఆయన అన్నారు. అయాగ్రామాల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజీయే రాజమార్గం

- చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య
- లోక్అధాలత్‌లో 1014 కేసులు పరిష్కారం
- రూ.24లక్షల18వేల 300 జరిమానా...



కేసులు పరిష్కరిస్తున్న జడ్జీ

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13)ః** రాజీయే రాజమార్గామని చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య అన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో శనివారం జూనియర్ సివిల్ జడ్జ్ ఉపధ్యాయ విజయ్‌కుమార్, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జీ జె.సాంబశివరావుతో కలిసి నిర్వహించిన లోక్‌అధాలత్‌లో 1014 కేసులు పరిష్కరించి రూ.24లక్షల18వేల300 జరిమానా విధించారు. ఈసందర్భంగా చేవెళ్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీపడడం వల్ల తక్షణమే పరిష్కారం జరుగుతుందన్నారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని, రాజీమార్గం ఎంచుకుని కేసులను లోక్అధాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్అధాలత్‌లో పరిష్కారమైన కేసులు మరోసారి కోర్టును ఆశ్రయించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఈలోక్ అధాలత్‌లో సీనియర్ సూపరింటెండెంట్ యాదయ్య, క్రిష్ణవేణి, ఇందిర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మహేష్‌గౌడ్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.కృష్ణ, సీనియర్ న్యాయవాధులు పాండురంగారెడ్డి, గీతావానజాక్షి, చంద్రశేఖర్, కృష్ణగౌడ్, కుమార్, మహేష్‌గౌడ్, శివరాజ్, అభిలాష్‌రెడ్డి, తలారి ప్రకాష్, ముక్తార్, కోర్టు సిబ్బంది నర్సింలు, అనిల్‌కుమార్, అనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఓరుగంటి వెంకటేష్ గౌడ్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13) :** గద్వాల గర్జన భారీ బహిరంగ సభ సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ను ఆయన నివాసంలో శనివారం ఘటకేసర్ సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు, కొర్రెముల గ్రామం మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కేటీఆర్ ఆశీర్వాదం తీసుకుని, గద్వాల గర్జన భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. పార్టీ నాయకత్వం పట్ల తన నిబద్ధతను వ్యక్తపరిచిన వెంకటేష్ గౌడ్, భవిష్యత్తులో బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు....


### కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ కృష్ణ



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13):** బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు నగరంలోని ఆయన నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ కు చెందిన బీసీ సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి బిఆర్.కృష్ణ టైగర్ ఆర్. కృష్ణయ్యతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి సంఘం కార్యదర్శి అంతయ్య, రంగారెడ్డి యువజన బిసి సంఘం అధ్యక్షుడు మల్లేష్, వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాండు, వికారాబాద్ మండల అధ్యక్షులు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు అరుణ్ రెడ్డికి అంతర్జాతీయ పురస్కారం

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13)ః** ఆర్ట్ ఆఫ్ లర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ పురస్కార ప్రధానోత్సవం - 2025 కార్యక్రమం శనివారం హైదరాబాద్ లోని శారదా మ్యూజిక్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సినీనటి,నిర్మాత బత్తిని కీర్తి లతా గౌడ్, పలువురు ప్రముఖులు పాల్గొనడం జరిగింది. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అన్ని రంగాలలో ఆరితేరిన వారు పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక పాత్రికేయుడు పన్నాల అరుణ్ రెడ్డి కి అంతర్జాతీయ పురస్కారం అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బత్తిని కీర్తి లతా గౌడ్, సభాధ్యక్షులు నాదమునుల రామారావు,అభినందనల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో ఆయా రంగాల్లో సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ పురస్కారాలు అందజేయడం పట్ల ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక ముందు కూడా పాత్రికేయ వృత్తిలో బాధ్యతాయుతంగా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే మరిన్ని వార్తా కథనాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న అరున్ రెడ్డి

## అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు



అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీస్‌స్టేషన్‌కు తరలించబడ్డ ట్రాక్టర్

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 13):** మాడ్గుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 9-45 గంటల సమయంలో గస్తీ నిర్వహిస్తున్న మాడ్గుల పోలీసులకు మాడ్గుల గ్రామపంచాయతి ఎదుట టిజి07యు9184 నంబర్‌గల ట్రాక్టర్, టిజి07యు 9170 నంబర్ గల ట్రాలీలో ఇసుకతో వెళ్తున్నట్లు గుర్తించగా అట్టి వాహనాన్ని ఆపే క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ పారిపోయినట్లు, ట్రాక్టర్ యజమాని వివరాలు ఆరా తీయగా మాడ్గులకు చెందిన ఏ. శివ అని, డ్రైవర్ ఎమ్మె బాషగా గుర్తించడం జరిగిందని సి.ఐ వివరించారు. ఈ మేరకు ఎలాంటి అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమాని, డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.

# మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మారావు గుండా గిరి

## అనుచరులతో కలిసి స్థానికులపై దాడి...



**మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 13)ః** మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ పద్మారావుపై అనేక ఆరోపణలు స్థానికుల వద్ద బలంగా వినిపిస్తున్నాయి. శనివారం వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్‌లో కాలనీ ప్రసిడెంట్ ఉపేందర్‌రెడ్డి ఏర్పాటుచేసిన సమావేశంలో డబ్బులు రెండు కోట్లు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి.

ఇదే విషయమై కాలనీవాసి రాజ్‌కుమార్ నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న స్థానిక మాజీ కౌన్సిలర్ అతని అనుచరులు కర్రలతో, కుర్చిలతో రాజ్‌కుమార్‌పై దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలపలయ్యారు. రాజ్‌కుమార్‌పై పాత కక్షలతో రగిలిపోయిన పద్మారావు అతని అనుచరులు ఉపేందర్‌రెడ్డికి సపోర్ట్‌గా కాలనీవాసులపై దాడి చేశారు. అంతే కాకుండా గతంలో నెక్నాంపూర్ శివాలయం గోడ కూల్చిన కేసు, ఇంటి నిర్మాణం కోసం సంతోష్‌రెడ్డి బెదిరింపులు కూడా అనేక కేసులు నమోదు చేసిన నార్సింగ్ పోలీసులు ఈ కేసును ఎలా చేదిస్తారో అని స్థానికులు అనేక ఆరోపణలు చేస్తున్నారు. రాజ్‌కుమార్ భార్య శ్రీలత నార్సింగ్ పోలీసులకు పిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకొవాలని కొరారు.



